క్లుప్తంగా

దివ్యాంగులకు సన్మానం

ఖిల్లాఘనపురం: మండలకేంద్రంలోని పద్మశాలి కల్యాణ మండపంలో శనివారం మండల బీజేపీ శాఖ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బుచ్చిబాబు గౌడ్, జిల్లా ఎస్టీమోర్చా అధ్యక్షుడు రవినాయక్‌లు మాట్లాడుతూ.. పీఎం జన్మదినం సందర్భంగా సేవాపక్షం నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్‌సభ్యులు సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్‌రెడ్డి, పెద్దచెన్నయ్య సాగర్, శేఖర్, పవన్, దివ్యాంగులు పాల్గొన్నారు.

రేషన్‌బియ్యం పట్టివేత

కొత్తకోట రూరల్: రేషన్‌బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న ఓ వాహనాన్ని కొత్తకోట పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా పట్టుబడ్డ ఘటన చోటు చేసుకున్నది. ఏపీ రాష్ట్రం కర్నూల్‌జిల్లా, ప్యాపిలి మండలం, కాలచర్ల గ్రామానికి చెందిన జెల్లు తిమ్మరాజు బొలేరో వాహనంలో బియ్యాన్ని తరలిస్తుండగా శనివారం తెల్లవారుజామున కొత్తకోట పోలీసులు అమడబాకుల గ్రామ స్టేజీ ఎన్‌హెచ్44 పై పెట్రోలింగ్‌లో ఎలాంటి పత్రాలు చూపకపోవడంతో స్టేషన్‌కు తరలించారు. సివిల్ సప్లయర్స్ అధికారులకు సమాచారం అందించారు. డీటీ పరమేష్ వాహనంలో రేషన్ బియ్యంగా గుర్తించారు. 50 బస్తాల బియ్యాన్ని ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్‌కు తరలించి వాహనాన్ని పోలీసులకు అప్పగించినట్టు డీటీ తెలిపారు. ఈ మేరకు డీటీ దుబ్బాక పరమేష్ ఇచ్చిన ఫిర్యాదుమేరకు కేసునమోదు చేసినట్టు ఎస్ఐ ఆనంద్ తెలిపారు.

కూరగాయల మార్కెట్ స్థల పరిశీలన

కొత్తకోట రూరల్: కూరగాయల మార్కెట్ స్థలాన్ని శనివారం మున్సిపల్ కమిషనర్ సైదయ్య పరిశీలించారు. కురుస్తున్న వర్షాల కారణంగా మార్కెట్ ప్రాంగణం మొత్తం బురదమయంగా ఉండడంతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. కమిషనర్ మార్కెట్ స్థ లాన్ని పరిశీలించారు. మరమ్మతులు చే యాలని సీడీసీ మాజీచైర్మెన్ చెన్నకేశవరెడ్డి కోరారు.

అప్రమత్తంగా ఉండాలి

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలలకు పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సైదయ్య అన్నారు. శిథిలావస్థకు చేరిన ఇళ్లలో ఉన్న వారు తక్షణమే రక్షిత ప్రదేశాలకు లేదా తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలన్నారు.

పురాతన విగ్రహాలను కాపాడుదాం..

పాన్‌గల్: ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా ఎమ్మార్సీ సిబ్బందితో మండలకేంద్రంలో యాదవ్ వినాయక మండపం వెనుక ఉన్న సతిశిల విగ్రహాన్ని పరిశీలించారు. ఈ విగ్రహం నిర్మాణం రీత్యా చాళుక్య శైలిలో ఉన్నదని, శిల్పం సుమారుగా 800 ఏళ్ల క్రితం నాటిదని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది గోవింద్‌నాయక్ పాల్గొన్నారు.

మహిమాన్వితం.. హనుమాన్ ఆలయం



వనపర్తిటౌన్: జిల్లాకేంద్రంలోని చింతల అభయాంజనేయస్వామి ఆలయం మహిమాన్వితమైందని, శతాబ్దాలుగా పూజలు అందుకుంటున్నారని వనపర్తి సంస్థానాధీశుల వారసుడు రాజా కృష్ణదేవరావు అన్నారు. శనివారం రాజాబంగ్లాలో దేవి పూజలు నిర్వహించి చింతల హనుమాన్ ఆలయంలో పూజలు చేశారు. గణపతి, శివాలయంలో అర్చన చేయించుకున్నారు. ఆయనవెంట ఆరుద్ర, రాజారామేశ్వర్‌రావు ట్రస్ట్ యోగానంద్‌రెడ్డి, మధుసూదన్‌రెడ్డి, వినయ్‌కుమార్‌రెడ్డి, అర్చకులు శంకర్‌సింగ్, నాగచంద్రుడు, మాజీకౌన్సిలర్ తిరుమల్, ప్రభాకర్ తదితరులు ఉన్నారు.

వాగులో చిక్కుకున్న వ్యక్తిని కాపాడిన పోలీసులు



మదనాపురం: మండల కేంద్ర సమీపంలోని చిన్నవాగులో చిక్కుకున్న ఓ వ్యక్తి ని స్థానిక పోలీసులు కాపాడారు. ఎస్ఐ శేఖర్‌రెడ్డి తెలిపిన వివరాలు.. నవాబుపేట మండలం కారుకొండకు చెందిన రాగుల కురుమూర్తి శుక్రవారం అర్ధరాత్రి మదనాపురం వద్ద వాగు దాటడానికి ప్రయత్నించాడు. వాగు దాటే క్రమంలో నీటి ప్రవాహంలో ఎక్కువవడంతో వాగులో చిక్కుకున్నాడు. భయంతో అరుపులు కేకలు వేయడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ శేఖర్‌రెడ్డి, చెన్నకృష్ణ, శివకుమార్, ఓడెన్న జేసీబీ సాయంతో అతడిని కాపాడారు.

చట్టాలపై అవగాహన

వనపర్తి రూరల్: ప్రతిఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని శ్రీ రంగాపురం ఎస్ఐ హిమబిందు తెలిపారు. శనివారం మండలకేంద్రంలో ఆమె పోక్సో, బాల్యవివాహాలు, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.

శిథిలావస్థలో పశు వైద్యశాలలు



కడుకుంట్ల గ్రామంలో శిథిలావస్థలో ఉన్న పశువైద్యశాల



తాటిపాములలో పైకప్పు సీకులు తేలిన భవనం

- భయం..భయంగా విధుల నిర్వహణ
- నూతన భవనాల నిర్మాణాలకు ఎదురుచూపులు
- పట్టించుకోని పాలకులు, అధికారులు

వనపర్తి రూరల్: మండలంలోని కడుకుంట్ల, పెబ్బేరు మండలంలోని రంగాపురం, శ్రీ రంగాపురం మండలంలోని తాటిపాముల గ్రామాల్లోని పశు వైద్యశాల భవనాలు శిథిలావస్థకు చేరడంతో విధులు నిర్వహించేందుకు వైద్యసిబ్బంది భయపడుతున్నారు. ఆసుపత్రి భవనాలు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి.

ఆసుపత్రుల్లో వైద్యం అందించడానికి సిబ్బంది బిక్కుబిక్కు మంటూ విధులు నిర్వహిస్తున్నారు. సుమారు 30ఏళ్ల క్రితం నిర్మించిన భవనాలు కావడంతో పూర్తిగా శిథిలావస్థకు చేరాయి. వనపర్తి మండలంలోని కడుకుంట్ల ఆసుపత్రి పరిధిలోని గ్రామాలు అంజనగిరి, నాగవరం, రాజపేట, కాశింనగర్, మెంటేపల్లి, శ్రీరంగాపురం మండలంలోని తాటిపాముల పరిధిలోని కంభాళాపురం తండా, కుంటితండా, పెబ్బేరు మండలంలో రంగాపురం పరిధిలోని బునాదిపురం,పెంచికలపాడు, జనుంపల్లి, మునుగమోనిదిన్నే గ్రామాల పశువులకు వైద్యం అందిస్తున్నారు. ఈ భవనాల్లో మూడు గదులున్నాయి. కడుకుంట్లలో గత రెండేళ్ల కింద కురిసిన భారీ వర్షాలకు ఓ గదిలో గోడకూలి ద్వారం ఏర్పడి శిథిలావస్థకు చేరింది. మరోరెండు గదులు పగుళ్లు ఏర్పడ్డాయి. తాటిపాములలో వర్షాలకు నీరు కారి భవనం కప్పు సీకులు తేలాయి. సైడుగోడలు పగుళ్లు వచ్చి శిథిలావస్థకు చేరింది. రంగాపురం భవనం వర్షాలకు పైకప్పు సీకులు తేలాయి. గదుల సైడుగోడలు పగుల్లు ఏర్పడి, కిటికీలు ఊడి రంధ్రాలు ఏర్పడి శిథిలావస్థకు చేరాయి. వర్షాలు వచ్చిదంటే గదుల్లో నీరు చేరి ఉండటానికి దారిలేక పశువులకు నిత్యం బిక్కుబిక్కుమంటూ సిబ్బంది వైద్యం అందిస్తున్నారు. వ్యవసాయంలో యంత్రాల వాడకం పెరగడం, పశువుల పోషణ భారంగా భావించడంతో పశుసంపద తగ్గుతూ వస్తుంది. దీంతో ప్రభుత్వాలు సైతం పశువుల ఆస్పత్రులను సైతం పట్టించుకోవడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

పశుసంతతి గ్రామాలు	తెల్ల పశువులు	నల్ల పశువులు	గొర్రెలు	మేకలు
కడుకుంట్ల	638	620	20,063	1,092
రంగాపురం	743	817	9,610	985
తాటిపాముల	1,280	1146	8,820	542

ఎప్పుడు కూలుతుందో తెలియదు



పశువుల ఆస్పత్రి పూర్తిగా శిథిలావస్థకు చేరి కూలిపోయే దశకు చేరింది. అస్పత్రి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. నిధులు మంజూరు చేసేంత వరకు వేరే భవనంలోకి మార్చాలి.

– అల్లెన్నయాదవ్, కడుకుంట్ల గ్రామం

నిధులు మంజూరు చేయండి



గ్రామంలో పశు వైద్యశాల నిర్మించి సుమారు 30 ఏళ్లవుతుంది. వానలకు భవనం పాతగా అయింది. వైద్యం కోసం ఆస్పత్రికి వెళ్లినప్పడు ఎప్పుడు కూలుతుందోనే మోనని భయమేస్తుంది. కొత్త భవన నిర్మాణం కోసం ప ్రభుత్వం నిధులు మంజూరు చేయండి.

– భగవంతుయాదవ్, రంగాపురం గ్రామం

ప్రజాప్రతినిధులు దృష్టిసారించాలి



గ్రామంలో పశువుల ఆస్పత్రి భవనం వర్షాలకు శిథిలావస్థకు చేరింది. పశువులకు వైద్యం చేయాలంటే మందులు ఉండాలి. భవనం కారుతుంటే మందులు ఎక్కడ పెట్టుకోవాలి. కనుక ప్రజాప్రతినిదులు కొత్త భవన నిర్మాణానికి దృష్టి సారించాలి.

– గౌనికాడి రాముడు, తాటిపాముల గ్రామం

ప్రతిపాదనలు పంపించాం



ఆయా గ్రామాల్లో పశువుల ఆసుపత్రి భవనాలు శిథిలావస్థకు చేరడం వాస్తవం. నూతన భవనాల నిర్మాణాల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం.

– వెంకటేశ్వర్‌రెడ్డి, జిల్లా పశువైద్య అధికారి, వనపర్తి

బీఎల్వోలకు బకాయిలు చెల్లించాలి



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించిన అంగన్‌వాడీ కార్యకర్తలు

కొత్తకోట: అంగన్‌వాడీ టీచర్లకు పెండింగ్‌లో ఉన్న బీఎల్‌ఓ డబ్బులను వెంటనే ఇవ్వాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో శనివారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి అధికారులకు వినతిపత్రాన్ని ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా జిల్లా కోశాధికారి బొబ్బిలి నిక్సన్ మాట్లాడుతూ.. 2022సంవత్సరం నుంచి 2025 ఆగస్టు వరకు అంగన్‌వాడీ టీచర్లకు రావాల్సిన బీఎల్‌ఓ డబ్బులు అధికారులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఎల్‌ఓ వనజ, నిర్మల, విజయలక్ష్మి, అలివేల, రేవతి, ప్రసన్న, శ్రీదేవి, పార్వతి, అంబుబాయి, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

కనీస వేతన జీఓ అమలు చేయాలి



నిరసన తెలుపుతున్న కార్మికులు

వనపర్తిరూరల్: కనీస వేతన జీవో తక్షణమే విడుదల చేస్తూ, కాలం చెల్లిన పాతటెండర్ల ఏజెన్సీలను రద్దు చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి సురేష్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లాకేంద్రంలోని మాతశిశు సంరక్షణ కేంద్రంలో పారిశుద్ధ్య, సెక్యూరిటీ కార్మికులతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శానిటరీ భద్రత, రోగి సంరక్షణకు ఏజెన్సీల కాలం ముగిసిందని, తక్షణమే కాలం చెల్లిన ఏజెన్సీలను రద్దుచేసి, నూతన టెండర్ పాలసీ ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

యువత రాజకీయాల్లోకి రావాలి

అమరచింత: భగత్‌సింగ్ స్ఫూర్తితో నేటితరం యువకులు రాజకీయాల్లోకి రావాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు రాఘవేంద్ర అన్నారు. భగత్‌సింగ్ 118వ జయంతిని పురస్కరించుకొని శనివారం జీఎస్ భవన్‌లో భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైఎఫ్ఐ టౌన్ అధ్యక్షుడు చందు, రామ్‌సాగర్, అజయ్, రసూల్, ఖాజా, ఆకాష్, భాను, బన్ని కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దూషించిన వ్యక్తులపై కేసు నమోదు

వనపర్తి రూరల్: మహిళను అసభ్య మాటలతో దూషించిన ఇద్దరు వ్యక్తులపై శనివారం కేసు నమోదు చేశామని శ్రీరంగాపురం ఎస్ఐ హిమబిందు తెలిపారు. శ్రీరంగాపురం మండలంలోని నాగసానిపల్లి గ్రామానికి చెందిన బొగ్గు ప్రవీణ్, జయరాజ్ శుక్రవారం సాయంత్రం గ్రామంలోని కిరాణం షాపు దగ్గరికి వెళ్లి షాపులో ఉన్న మహిళను బూతు మాటలతో దూశించారు. ఆమె శనివారం బాధితురాలు పోలీస్‌స్టేషన్‌లో ఇద్దరు వ్యక్తులపై ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసునమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

వైభవంగా కొనసాగుతున్న నవరాత్రి ఉత్సవాలు




అమరచింత కాళికాలయంలో లలిత త్రిపురసుందరి దేవిగా..



కొత్తకోట కన్యకాపరమేశ్వరి ఆలయంలో ...



ఖిల్లాఘనపురంలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు



కోటిలింగేశ్వరస్వామి ఆలయంలో లలితాదేవిగా



ఆత్మకూర్ స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో పూజలు చేస్తున్న భక్తులు



కొత్తకోట: అంబాభవాని ఆలయంలో ..



ఆత్మకూర్ వాసవీమాత ఆలయంలో..



చిట్యాల శివాలయంలో లక్ష్మీదేవి అలంకరణ

సాక్షి, నెట్‌వర్క్:

- పాన్‌గల్: దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలకేంద్రంతో పాటు మాందాపూర్, అన్నారం, రాయినిపల్లి, తెల్లరాళ్ళపల్లి, గోప్లాపూర్ కేతేపల్లి కన్యాకపరమేశ్వరీ ఆలయంలో లలిత త్రిపుర సుందరిగా భక్తులు అలంకరించారు.

అమరచింత: మండలంలో శ్రీకృష్ణనగర్‌లోని కాళీకామాత, విఘ్నేశ్వర భవానినగర్‌లో లలితత్రిపుర సుందరిదేవిగా అలంకరించారు. జమ్ములమ్మ ఆలయంతోపాటు శివచౌడేశ్వరి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

- కొత్తకోట: పట్టణంలోని కన్యకాపరమేశ్వరి, అంబాభవాని ఆలయంలో అమ్మవార్లకు లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని అలంకరించారు.
- వనపర్తి రూరల్: మండలంలోని చిట్యాల శివాలయం, అచ్చుతాపురం ఆంజనేయస్వామి పెబ్బేరులో కన్యాకాపరమేశ్వరి ఆలయంలో ళలితాదేవి అలంకరణతో పూజలు నిర్వహించారు.
- ఖిల్లాఘనపురం: ఖిల్లాఘనపురం, పర్వతాపురం, మామిడిమాడ, మానాజీపేట, ఉప్పరిపల్లి శనివారం అర్ధనారీశ్వరిదేవిగా అలంకరించారు.
- కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి శివారులో దత్తకోటిలింగేశ్వరస్వామి లలితాదేవిగా భక్తులు అలంకరించారు.
- ఆత్మకూర్: పట్టణంలోని నీలకంఠేశ్వరస్వామి, కేశవస్వామి స్వర్ణకారుల సంఘం, ఆర్యవైశ్యసంఘం కన్యకాపరమేశ్వరి, బాలబ్రహ్మేశ్వరస్వామి, కోట్లాంజనేయస్వామి, అష్టలక్ష్మి ఆలయంలో, వాల్మీకినగర్‌లో, బీసీకాలనీలో శనివారం అమ్మవారు శ్రీ మహాలక్ష్మిదేవిగా అలంకరించారు.

స్థానిక సంస్థల రిజర్వేషన్లు ఖరారు



వీపనగండ్ల: మండలంలో 8 ఎంపీటీసీ స్థానాలకు 14 గ్రామ పంచాయతీలకు జరుగనున్న స్థానిక ఎన్నికలకు గాను గ్రామాల వారిగా రిజర్వేషన్లు ఖరారైనట్లు ఎంపీడీఓ శ్రీనివాసారావు తెలిపారు. ఎంపీపీ బీసీ మహిళకు రిజర్వ్‌డ్ కాగా జెడ్పీటీసీ బీసీ జనరల్ రిజర్వ్‌డ్ అయినట్లు ఆయన తెలిపారు. వల్లభాపురం ఎంపీటీసీ జనరల్‌మహిళ, బొల్లారం ఎస్‌టి జనరల్, సంగినేనిపల్లి, తూముకుంట గ్రామాలు జనరల్ కాగా వీపనగండ్ల ఎస్సీ జనరల్, కల్వరాల్ల బీసీ మహిళ, గోవర్ధనగిరి, పుల్గర్‌చర్ల ఎంపీటీసీ స్థానాలు బీసీ జనరల్ రిజర్వ్‌డ్ అయినట్లు ఆ యన తెలిపారు. 14 గ్రామ పంచాయతీల్లో తూముకుంట, బొల్లారం, సంపత్‌రావుపల్లి గ్రామాలు జనరల్ కాగా సంగినేనిపల్లి జనరల్ మహిళ, వీపనగండ్ల ఎస్సీ జనరల్, కల్వరాల్ల ఎస్సీ మహిళ, గోవర్ధనగిరి, పుల్గర్‌చర్ల, రంగవరం బీసీ జనరల్, వల్లభాపురం, గోపల్‌దిన్నె బీసీ మహిళ, కొర్లకుంట జనరల్ మహిళ, నాగర్లబండతాండా ఎస్‌టి జనరల్, వల్లభాపురం తండా ఎస్‌టీ మహిళకు రిజర్వ్ అయ్యిందన్నారు.

గోపాల్‌పేట మండలంలో

గోపాల్‌పేట: ఉమ్మడి గోపాల్‌పేట మండలానికి సంబంధించి అధికారులు రిజర్వేషన్లు ప్రకటించారు. మండలంలోని పొలికెపాడు ఎంపీటీసీ ఎస్టీ, గోపాల్‌పేట-1 ఎస్సీ జనరల్, గోపాల్‌పేట-2 ఎస్సీ మహిళ, ఏదుట్ల-1 బీసీ జనరల్, మున్ననూరు బీసీ జనరల్, బుద్దారం బీసీ జనరల్, ఏదుట్ల-2 బీసీ మహిళ, తాడిపర్తి జనరల్ మహిళ, చెన్నూరు అన్ రిజర్వ్‌డ్‌కు కేటాయించారు. రేవల్లి మండలానికి సంబంధించి బండరావిపాకుల ఎస్సీ జనరల్, రేవల్లి బీసీ జనరల్, నాగపూర్ అన్‌రిజర్వ్‌డ్ జనరల్, తల్పునూరు అన్‌రిజర్వ్‌డ్ మహిళ, కేశంపేట బీసీ మహిళకు కేటాయించారు.

అమరచింత మండలంలో

అమరచింత: మండలంలో సర్పంచ్‌ల రిజర్వేషన్‌లు ఖరారు అయ్యాయి. మండలంలోని కొంకన్వానిపల్లె గ్రామ సర్పంచ్‌ను బీసీ మహిళకు కేటాయించగా మిట్టనందిమళ్ళ సర్పంచ్‌ను బీసీ మహిళకు కేటాయించారు. నందిమళ్ళను బీసీ జనరల్, మస్తీపురంను బీసీ జనరల్, ధర్మాపురంను బీసీ మహిళ, చిన్నకడుమూర్‌ను బీసీ జనరల్, చంద్రప్పతండా ఎస్టీజనరల్, నందిమళ్ళఎక్స్‌రోడ్ ఎస్సీ, సింగంపేట ఎస్సీ, చింతరెడ్డిపల్లె జనరల్ మహిళ, చంద్రగఢ్ జనరల్ మహిళ, పాంరెడ్డిపల్లే జనరల్, కృష్ణంపల్లి జనరల్, ఈర్లదిన్నెను జనరల్‌కు కేటాయించారు.

ఎంపీటీసీలు..

నందిమళ్ళ ఎంపీటీసీని జనరల్ మహిళ, ఈర్లదిన్నె ఎంపీటీసీని జనరల్, మస్తీపురంను ఎస్‌సీ జనరల్, చంద్రగఢ్ ఎంపీటీసీబీసీజనరల్, కొంకన్వానిపల్లె ఎంపీటీసీని బీసీ మహిళకు కేటాయించారు.

ఆత్మకూర్ మండలంలో

ఆత్మకూర్: మండలంలోని ఎంపీపీ జనరల్ మహిళా, జడ్పీటీసీ జనరల్.. ఏడు ఎంపీటీసీ స్థానాలు తిప్డంపల్లి జనరల్, ఆరేపల్లి, జనరల్ మహిళ, జూరాల జనరల్, దేవరపల్లి జనరల్, పిన్నంచర్ల బీసీ మహిళా, మూలమల్ల బీసీమహిళా, రేచింతల ఎస్సీ జనరల్ ఖరారైంది. 13 పంచాయతీలు రిజర్వేషన్లు ఈ విధంగా.. ఆరేపల్లి బీసీ జనరల్, బాలకిష్టాపూర్ జనర ల్ మహిళా, దేవరపల్లి బీసీ మహిళ, గుంటిపల్లి జ నరల్, జూరాల ఎస్సీ జనరల్, కత్తేపల్లి జనరల్, మేడేపల్లి బీసీ జనరల్, మోట్లంపల్లి బీసీ మహిళ, పిన్నంచర్ల జనరల్, రేచింతల ఎస్సీ మహిళా, తి ప్డంపల్లి జనరల్ మహిళ, తూంపల్లి బీసీ మహిళ, మూలమల్ల జనరల్ స్థానాలు ఖరారు అ య్యాయని ఎంపీడీఓ శ్రీపాద్, ఎంపీఓ శ్రీరాంరెడ్డి తెలిపారు.

ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



కొత్తకోటలో బాపూజీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పట్టణ పద్మశాలి సంఘం

వనపర్తిటౌన్: కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు ప్రజలు మరువలేరని మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం జిల్లాకేంద్రం మున్సిపల్ కార్యాలయంలో బాపూజీ జయంతిని నిర్వహించారు. ఈ మేరకు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుల స్ఫూర్తివేదిక ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ కళాశాలలో రాష్ట్ర చైర్మన్ రాజారామ్‌ప్రకాశ్, కవులు, ప్రజా, కులసంఘాల నాయకులు బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో మేనేజర్ శంకరయ్య, డీఈఈ యూనుస్, రెవెన్యూ ఆఫీసర్ సాయిరాం, ఆర్ఐ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఉమమహేశ్వర్‌రెడ్డి, గిరిరాజాచారి, గంధం నాగరాజు, బండలయ్య, దేవన్న నాయుడు, బాలస్వామి నాయుడు, రిటైర్డ్‌సోల్జర్ గబ్బర్ సింగ్‌నాయక్, వెంకట్రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొత్తకోట: పట్టణంలో తెలంగాణ చౌరస్తాలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని బీసీ కుల సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ అధ్యక్షుడు రాములు యాదవ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు మహంకాళి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నరసయ్య, సంబారి శ్రీను, రాము, బాలరాజు, శేఖర్, కురుమూర్తి, రాములు, గాజుల శేఖర్, రమేష్ చారి పాల్గొన్నారు.

అమరచింత: కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురపాలిక కార్యాలయంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు నివాళులర్పించారు.

ఎడతెరిపిలేని వానలు..



తూముకుంట వద్ద పారుతున్న వరద

అమరచింత: గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలతో చేతికొచ్చిన పత్తిపంట పూర్తిగా దెబ్బతిన్నది. వీటితో పాటు వాగులు, వంకలు, చెరువులు అలుగు పారుతుండటంతో వరదనీటిలో వరి పంట పొలాలు చిక్కుకున్నాయి. పత్తి పంటలకు తెగుళ్ల బారినుంచి, అధికవర్షాల నుంచి కాపాడుకుంటున్న రైతు ఉన్న కాస్త పత్తిని ఏరుకుందామనుకున్న సమయంలోనే ఇలా వాన రూపంలో నష్టం జరగడంతో రైతన్న కన్నీరు పెడుతున్నారు. జిల్లా మొత్తంలో సుమారు 33వేల ఎకరాల పత్తి పంటతో పాటు 2లక్షల ఎకరాల్లో వరిపంటను రైతులు సాగు చేస్తున్నారు. వీటిలో పత్తి పూర్తిగా దెబ్బతిన్న వరిమాత్రం అక్కడక్కడ రూ.20వేల ఎకరాలకు పైచిలుకు వరద కారణంగా దెబ్బతిన్నదని రైతన్నలు వెల్లడిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

వీపనగండ్ల: మండలంలో రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పలు గ్రామాల్లోని చెరువులు, కుంటలు అలుగులు పారుతున్నాయి. మారుమూల గ్రామాల్లోని రహదారులకు వెళ్లే కల్వర్టుల వద్ద భారీగా వరదనీరు ప్రవహిస్తుండడంతో వాహనదారులు పంట పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులకు గురవుతున్నారు.

బతుకమ్మ వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శ్‌సురభి



మహిళలకు బహుమతులు అందజేస్తున్నఎమ్మెల్యే



బతుకమ్మలతో డిపో మహిళా ఉద్యోగులు

కొత్తకోట రూరల్: రాష్ట్ర గెజిటెడ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బతుకమ్మ వాల్ పోస్టర్‌ను జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో తెలంగాణ బతుకమ్మ వాల్‌పోస్టర్‌ను శనివారం రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి.చిన్నారెడ్డి, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కలెక్టర్ ఆదర్శసురభి, అదనపు కలెక్టర్ కీమ్యా నాయక్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా టీజీవో అధ్యక్షుడు ఎస్.వరప్రసాద్‌రావు, కార్యదర్శి ఎన్.సురేష్, అసోసియేట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి సత్యనారాయణతో పాటు అసోసియేషన్ ప్రతినిధులు ప్రభాకర్, ప్రశాంత్‌గౌడ్, అఖిల్, నరసింహారెడ్డి, వరలక్ష్మి, రేవతి, కృష్ణ, శివతేజ, పర్వతాలు తదితరులు ఉన్నారు.

కొత్తకోట: వనపర్తి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు భీమ ప్రసన్న లక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలో బీపీఆర్ గార్డెన్‌లో శనివారం బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి సతీమణి కవితతో పాటు పాల్గొన్నారు. హైదరాబాద్‌కు చెందిన విశిష్ట డైమండ్స్ జువెల్లర్స్ శ్రీదేవి ఆనంద్‌బాబు ఖర్చులతో బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్రఆర్యవైశ్య మహిళ అధ్యక్షురాలు ఉప్పల శారద, కార్యదర్శి సామ్రాజ్యలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు బుచ్చయ్య, పట్టణ అధ్యక్షుడు భీమ చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వనపర్తిటౌన్: వనపర్తి డిపోలో శనివారం డిపో మేనేజర్ దేవేందర్‌గౌడ్ ఆదేశాల మేరకు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ మేరకు మహిళ ఉద్యోగులు, కండక్టర్లు సిబ్బంది బతుకమ్మలను చేసి పూజలు చేశారు. ఈ సందర్భంగా బొడ్డెమ్మలు కొట్టి, కోళాహాళంగా నిర్వహించారు. కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు చంద్రమ్మ, కవిత, రాదమ్మ, వరలక్ష్మి, రాజేశ్వరి, భాగ్యలక్ష్మి, జ్యోతి, రాధ, భారతమ్మ, గ్యారేజ్ సిబ్బంది పాల్గొన్నారు.